


# ఇసుకేస్తే రాలని ఇసుక లారీలు



- ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం
- రహదారులపై లారీల బీభత్సం
- వాహనదారులకు తప్పని తిప్పలు
- మూడు గంటల పాటు రోడ్లపై ప్రజల పడిగాపులు
- అంబులెన్స్ కే దొరకని దారి






**చర్ల, అక్టోబర్ 11 (డి డి 9 వార్త)** చర్ల లోని ప్రధాన రహదారులన్నీ ఇసుక లారీలతో రోడ్లకు ఇరువైపులా నిలిచిపోవడంతో వాహనాలకు, వాహనదారులకు దారి దొరకని పరిస్థితి. ఈరోజు ఉదయం దాదాపు మూడు గంటలు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భద్రాచలం చర్ల వెంకటాపురం రహదారి ధ్వంసమైన మాట అలా ఉంచితే ఇసుక క్వారీల్లో లారీల నిలుపుదల కు స్థలం ఏర్పాటు చేయక పోవడం తో ఒక్కసారిగా లారీలు భద్రాచలం ..చర్ల .. వెంకటాపురం రాష్ట్రీయ రహదారులన్ని ఇసుక లారీలతో నిండిపోయాయి. కలివేరు ,కుదునూరు, సుబ్బంపేట గొల్లగూడెం వద్ద భారీగా ఇసుక లారీలు నిలవడం తో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. చివరకు అత్యవసర సేవలనందించే అంబులెన్స్ సైతం ఈ ట్రాఫిక్ లో చిక్కుకుపోయింది, ఇక ఇతర వాహనాల పరిసితెంటో మీకే తెలియాలి. రోడ్ల పైన ఈ లారీలను వేగంగా నడపడం మూలంగా వాహనదారులు, ప్రజలు రోడ్లపైకి రావాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రావలసిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ లారీల వలన రోడ్ల పైన లేచే దుమ్ము,ధూళి లో సూక్ష్మ కణాల వలన ప్రజలకు శ్వాస సంబంధిత, చర్మ సమస్యలు, కళ్ళ సమస్యలు లాంటి వివిధ రకాల

ఆరోగ్య

సమస్యలు
వస్తున్నాయని
ప్రజలు ఆందోళన
చెందుతున్నారు. ఇసుక ర్యాంపులు నిర్వహించే కాంట్రాక్టర్లు రోడ్లపై దుమ్ము,దూళి లేవకుండా చూసేలా, వారికి వచ్చే ఆదాయం పైనే కాకుండా, ప్రజల ఆరోగ్యం పైన కూడా దృష్టి పెట్టాలని కోరుకుంటున్నారు. ఇప్పటికైనా దీనికి సంబంధించిన ఆయా శాఖల అధికారులు అవసరమైన మేరకే ఇసుక లారీలకు పర్మిషన్లు ఇవ్వాలని దానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. విషయం తెలుసుకున్న సీఐ రాజు వర్మ పోలీసులు బృందాలతో అక్కడి కి చేరుకొని ట్రాఫిక్ ను నియంత్రించి పరిస్థితిని చక్కదిద్దారు. .అసలే రహదారులు అధ్వానం కావడంతో పాటు టిఎస్ఎండిసి అధికారులు పెద్ద సంఖ్యలో ఇష్టానుసారం ఇసుక లారీలకు పర్మిషన్లు ఇవ్వడం, స్లాట్ లు బుక్ చేయటంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





# భద్రాచలం చర్ల రహదారి పై దిగబడిన ఇసుక లారీలు

- ట్రాఫిక్ జామ్ తో రోడ్ మీదే నిలిచిన వాహనాలు
- జేసీబీ తో పక్కకు మర్లింపు
- 5 గంటల పైగా స్తంభించిన రాకపోకలు
- 5 కిలో మీటర్ల మేర అన్ని ఇసుక లారీలే

**భద్రాచలం, అక్టోబర్ 11 (డిడి 9 వార్త) :** రోజు రోజుకి ఇసుక లారీల బీభత్సంతో అల్లాడిపోతున్న ఏజెన్సీ వాసులు రోజుకో కొత్త సమస్య తో చిత్రహింసలు పాలవుతున్నారు ఆదివారం సాయంత్రం సుమారు 7గంటల ప్రాంతంలో భద్రాచలం చర్ల ప్రధాన రహదారి పై రెండు ఇసుక లారీలు గుంతలలో దిగబడి ఇరుక్కుపోవడంతో సుమారు 5గంటలు వాహనాలు నిలిచిపోయిన సంఘటన చోటుచేసుకుంది . వివరాల్లోకి వెలితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల భద్రాచలం ప్రధాన రహదారి చింతలగూడెం వద్ద ఇసుక లారీలు రోడ్ మీద దిగపడడంతో మిగతా వాహనాలన్నీ ఆగిపోయి ట్రాఫిక్ సమస్య తలెత్తింది సుమారు అయిదు గంటలు ట్రాఫిక్ జామ్ వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితి ఏర్పడింది క్రేన్ సహాయంతో అష్టకష్టాలు పడి పక్కకి తీసేరు ఇసుక లారీల వలన అసలే రోడ్లన్నీ గుంతలు పడి ఉండడం ఆఫీస్ లకి వెళ్లాలన్న ఇళ్లకు చేరుకోవాలన్న చాలా సమయం పట్టడంతో త్వరగా ఆఫీస్ కి చేరుకోవాలంటే రెండు గంటల ముందు భయాల్దేరాలి అలాంటిది ఆఫీస్ లు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్లాలంటే ఇలా లారీలు ఇరుక్కుపోతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు నిత్యం ఇసుక లారీల రవాణా వలన మిగతా వాహనాలు భయటకి తీసుకెళ్ళి నడపలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది రోడ్లన్నీ గుంతలు మయంగా ఉండి ఈ రోడ్ల వెంబడి ఏదైనా వాహనాన్ని నడిపిస్తే షెడ్ కి తీసుకెళ్ళి రిపేర్ చేయించడంతో వచ్చిన జీతం వాటికే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు ఇసుక రవాణా నిలిపివేసి రోడ్ల నిర్మాణం జరిపించాలని ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు



